


శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాఖీ కట్టిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభా కాంక్షలు తెలియ జేశారు.

# అధికారులు బాధ్యతగా పనిచేయాలి

## సిఎం చంద్రబాబు నాయుడు






**అనంతసాగరం, ఆగస్ట్19ప్రభాతవార్త:** అధికారులు బాధ్యతగా పనిచేయండి నాలో 95 సిఎంను చూస్తారని రాష్ట్ర ముఖ్యమన్త్రి నారా చంద్రబాబు నాయుడుహెచ్చరించారు. అనంతసాగరం మండలం లో సోమవారం సోమశిల జలాశయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలాశయాన్ని సందర్శించారు. జలాశయానికి సంబంధించిన క్రస్ట్ గేట్లను , ఆఫ్రాన్ ప్రాంతాన్ని సిఎం పరిశీలించారు. అనంతరం రామాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం సోమశిల జలాశయం వరద తాకిడికి శివాలయం, ఆఫ్రాన్ ప్రాంతం ధ్వంసమైందన్నారు. తిరిగి పునరి ్మంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సోమశిల ప్రాజెక్ట్ 5లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుందన్నారు. సోమశిల, కండలేరు జలాశ యంలో 146టిఎంసిల నీటిని నిల్వ చేయవచ్చనా నరు. 20సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో జలా శయాలు తొలిసారిగా ఆగస్టులోనే నిండిపోయాయ న్నారు.రాష్ట్రంలో కరువు భూమిలో జలాశయాలను నిర్మించుకోవడం ముఖ్య లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పై దృష్టి పెట్టకపోవ డంతో రాష్ట్రంలో ఈపరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర సంపదను దుబారు చేసిందని, సర్వే రాళ్ళకోసం 700కోట్లు, పేపర్ ప్రకటన కోసం 400కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఆఫ్రాన్ పనులు, హైలెవల్ కెనాల్ పనులు పూర్తిచేయాలని అధికా రులను ఆదేశించారు. దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వేదిక ద్వారా ప్రజల సమస్యలను పరిష్క రిం చడానికి ఆత్మకూరు నియోజకవర్గం సోమశిలలో మొదటి సారిగా ఏర్పాటు చేయడం మన అదృష్టమన్నారు.స్థానికులు సమస్యలను వివరిస్తూ సోమశిలలో 30పడకల ఆసుపత్రికావాలని , పశువుల ఆసుపత్రి కావాలని , సోమశిల ఎస్టీ కాలనీ లో తాగునీరు సమస్యగా మారిందని దానికోసం పెద్ద ట్యాంక్ ఏర్పాటు చేయించాలని, పికెపాడు ఇసుక రీచర్‌లో యంత్రాలతో కాక కూలీలతో ఇసుకను లోడ్ చేయించాలని తద్వారా ప్రజలకు ఉపాది కల్పన అవుతుందని కత్తి సురేష్ ముఖ్యమన్త్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రజా వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి ప్రతి అర్జీకి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పొంగూరునారాయణ, సర్వేపలి లనియోజకవర్గ శాసనసభ్యులు సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,కోవూరునియోజకవర్గ శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావలి నియోజ కవర్గ శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వర రావ్,గూడూరు నియోజకవర్గశాసనసభ్యులు పాశం సునీల్, జిల్లా కలెక్టర్ఆనంద్,జిల్లాఎస్పీ కృష్ణకాంత్, మండల



## చంద్రబాబుకి స్వాగతం పలికిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు,ఆగష్టు19ప్రభాతవార్త వైద్యం** సోమ శిలకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకి హెలిప్యాడ్ వద్ద నెల్లూరుజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్అజీజ్ పుష్పగుచ్చాన్ని అంద జేసి ఘనంగా స్వాగతంపలికారు. అజీజ్‌ని చంద్ర బాబు నాయుడు ఆప్యాయంగా పలకరిం చారు .జిల్లా రాజకీయాలపై కాసేపు చర్చించుకున్నారు.

## నారాయణతో భేటీ అయిన గుంటూరు రేంజ్ ఐజీ



**నెల్లూరు,ఆగష్టు19ప్రభాతవార్త వైద్యం :** నెల్లూరు నగరంలోని చింతారెడ్డిపాలెంలో ఉన్న నారా యణ మెడికల్ కళాశాల ప్రాంగణంలోని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నివాసానికి సోమవారం గుంటూరు రేంజ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి చేరు కున్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణకు గుంటూరు రేంజ్ ఐజీ పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు. పలు విషయాలు చర్చించుకున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని సత్కరించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 19 ప్రభాతవార్త** సోమశిల డ్యామ్ పరిశీలన, రైతులతో ముఖాముఖి కార్యక్ర మంలో భా గంగా నెల్లూరు జిల్లా సోమశిలకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడుకు సోమవారం కావలి ఎమ్మెల్యే దగుమా టి వెంకట కృష్ణారెడ్డి ఘన స్వా గతంఎ లికారు.మంత్రులుఆనం రామనా రాయణరెడ్డి, పొంగూరు నారాయణ తో కలిసి హెలిప్యాడ్ వద్ద్ కు చేరుకున్న కృష్ణారెడ్డి సియం చంద్రబాబు నాయు డుని శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. అనంతరం చంద్రబాబుతో కలిసి ఎమ్మెల్యే డ్యామ్ పరిశీలనకు, అనంతరం సభాస్థలికి చేరుకున్నారు. కావలి నియోజకవర్గంలోని సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే దగుమాటి వినతి పత్రం అందజేశారు. చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌కి ధన్యవాదాలు

### ప్రశాంతమైన వాతావరణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలకు సదుపాయాల్లో నోకాంప్రమైస్ : జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 19, ప్రభాతవార్త** ప్రశాంతంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరుపుకుంటున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి అర్జీదారులు వందల సంఖ్యలో రావడం తెలిసిన విషయమై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల, పరిష్కార వేదికకు జిల్లా కలెక్టర్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి వాళ్లకు పలు సదుపాయాలు అందించాలని అధికారులకు సూచించారు. అర్జీదారులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని సదుపాయాలు అందించాలని తెలిపారు. ఈ సోమవారం ప్రశాంతమైన వాతావరణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కొనసాగింది. ప్రజలు తిక్కన ప్రాంగణంలో అధికారులు ఉన్న చోటే పక్కన షెడ్డుల్లో ఆన్‌లైన్ చేర్చడం, అక్కడే అర్జీ రాయించడం, అక్కడే టోకెన్ తీసుకొని ప్రశాంతంగా ఫ్యాను కింద కూర్చొని ఉంటే టోకెన్ ప్రకారం అధికారులను కలిపించే విధంగా సన్నాహాలు చేశారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్న సమస్యల పరిష్కార వేదికను హర్షం వ్యక్తం చేశారు. ఇవన్నీ సదుపాయాలు ప్రజలకు కల్పించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌కి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంచినీటి విషయం గానీ కూర్చునే విషయంలో గాని ఎక్కడ ఎటువంటి లోపాలు లేకుండా ప్రశాంతంగా ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం కొనసాగింది.

## సిఎం ను కలిసిన కొమ్మి



**చేజర్ల ఆగష్టు 19 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ్ని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యాక్షులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు సోమవారం సోమశిలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సోమశిల జలాశయ పర్యాటనకు విచ్చేసిన సందర్భంగా ఆయనకు పూలబొక్కే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంటకుమారుడు డాక్టర్‌ప్రదీప్, నాయకులున్నారు.

## కోవూరు అభివృద్ధికి సహకరించండి సిఎంకు వేమిరెడ్డి వినతి



**కోవూరు ఆగష్టు 19 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి మెమరాండం ఇవ్వడం జరిగింది. నియోజకవర్గ పరిధి లో గత కొనేళ్ళుగా మరమ్మత్తులకు నోచుకోని మలిదేవి డ్రైన్, సదరన్‌ఛానల్, పైడేరు ఎస్కేప్ ఛానల్, తదితర సాగునీటి కాలువ ల దుస్థితిని ఆమె సిఎంకు వివరించారు. పెన్నానదికి ఇరువైపులా ఇటు పోతిరెడ్డిపాలెం నుండి ముదివర్తి వరకు అటుపల్లిపాడు గాందీ ఆశ్రమం వద్ద రిటైనింగ్ వాల్స్ నేర్మించి కరక్టలు పటిష్ట పరచి కోవూరు నియోజకవర్గాన్ని వరదముప్పు నుండి కాపాడాలని కోరారు. పెన్నానది పై ముదివర్తి,ముదివర్తిపాళెం మద్య నత్త నడకగా సాగుతున్న సబ్‌మెర్సిబుల్ కాజ్‌వే నిర్మాణానికి నిధులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఆమె ముఖ్యమంత్రిని కోరారు.

## మంత్రి నారాయణచే నిరుపేదలకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్‌లు పంపిణీ





**నెల్లూరు,ఆగష్టు19ప్రభాతవార్త వైద్యం :** నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలో నిరుపేదలైన పలువురికి సోమవారం రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి డాక్టర్‌పొంగూరు నారాయణ, ఆయన కుమార్తె షరిణీలు తోపుడు బండ్లు,కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యలయంలో 23 మంది నిరుపేదలకు తోపుడు బండ్లు, 40 మందికి పైగా మహిళలకు కుట్టు మిషన్‌లు ఆందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ఆయన కుమార్తె షరిణీలు మాట్లాడుతూ నిరుపేదల జీవనోపాదులు మెరుగుపరచడమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని, దానికి తగ్గట్టు నెల్లూరులోని నిరుపేదలకు తమ ట్రస్ట్ ద్వారా ఇచ్చిన మాట ప్రకారం వీలైనంత సహాయం అందజేస్తున్నట్లు పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరిణి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ కుమార్తె షరిణా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని ఆయా డివిజన్ల పరిధిలో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి పలువురు సమస్యలను తెలయచేసి ఆర్థిక సహాయకు కోరారన్నారు. తమ బతుకుదెరువు మెరుగుదల కోసం సాయం చేయాలని విన్నవించారని చెప్పారు. నిరుపేదలందరి విజ్ఞప్తి మేకు తమ కుటుంబ సభ్యులంతా కలసి నారాయణ ట్రస్ట్ ఏర్పాటు చేసి కొంత నిధులు సమకూర్చి ఆ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు ఆర్థిక సహాయం ,జీవనోపాదుల మెరుగుదలకు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గతంలో 200 మందికి తోపుడు బండ్లు అందజేయగా ప్రస్తుతం మరో 23 మందికి తోపుడు బండ్లు ఆందజేయడంతో పాటు అర్హులైన 40 మందికి కుట్టుమిషన్‌లు పంపిణీ చేసినట్లు చెప్పారు. వీటి ద్వారా ప్రతిరోజు వారి పనిచేసుకుంటూ కొంత మేర వారి కుటుంబాలకు ఆధారంగా వుంటుందన్నారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తన తండ్రి నారాయణకు పేదవారి కష్టాలు తెలుసన్నారు. అందుకవ ఇచ్చిన మాటకు కట్టుబడి చెప్పిన పనులన్ని చేస్తున్నామని భరోసా ఇచ్చారు. టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అటు రాష్ట్ర అభివృద్ధితో పాటు ఇటు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోని ప్రధానంగా పనిచేస్తుందన్నారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ నెల్లూరు నగరాన్ని మెట్రో సిటీగా మార్చేందుకు ప్రణాళికాబద్దంగా ముందుకెళ్తున్నారని చెప్పారు.ఎన్నికలలో హామీల ఇచ్చిన హామీ మేరకు పలు హామీలను నెరవేర్చారని కోనియాడారు. అందులో బాగంగా వృద్ధులకు రూ.4వేల ఫించన్, అన్న క్యాంటిన్‌ల పున:ప్రారంభం,తదితర అంశాలన్ని నిరుపేదలకు కలసివచ్చే మహాద్భుతమైన పధకాలని చెప్పారు. ఇదే విధంగా టిడిపి ప్రభుత్వ పరిపాలన పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతుందని షరిణి తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట బిసి సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసి విజేతా రెడ్డి, నగర ఆధ్యక్షుడు మామిడాల మధు,టిడిపి ముఖ్యనేతలు వున్నారు.

## పందుల పెంపకం యువకుల ఆగడాలతో..భయభ్రాంతులౌతున్న బుచ్చి ప్రజలు



**బుచ్చి ఆగష్టు 19 ప్రభాతవార్త** మున్సిఫల్ సిబ్బందిపైన,సాధారణ ప్రజానికంపైన విచక్షణ రహితంగా దాడులు చేసిన పందుల పెంపకల సామాజిక వర్గానికి చెందిన యువకులను కఠినంగా శిక్షించాలని కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, బెల్లం మల్లారెడ్డి ,కౌన్సిలర్లు రాచూరు సత్యం, రహమత్,పఠాన్ మహబూభాషా, కూరగాయల మార్కెట్‌కిచెందిన వ్యాపారులు రత్నం కమీషనర్‌కి వినతి పత్రం అందజేశారు. రాత్రి సమయాలలో మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి ప్రజల్ని భయభ్రాంతులు చేస్తున్నారని వారు తెలిపారు.ఇటువంటి వైసిపి పార్టీ గాని నాయకులు గాని ఎప్పుడు ప్రోత్సహించరని ఆయన చెప్పారు. స్మశానం పక్కన వున్న పందుల పెంపక దారులకు వైసిపి ప్రభుత్వం హయాంలో జగనన్న లేవుట్‌లలో ఇళ్ళ స్థలం,ఇళ్ళు కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. వారు అక్కడికి వెళ్ళకుండా మార్కెట్ పక్కనే వుంటు టౌన్‌లో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని ఆయన ఆరోపించారు. మార్కెట్ వ్యాపారి రత్నం మాట్లాడుతు పందుల సామాజిక వర్గానికి సంబంధించిన వారిని ప్రశ్నిస్తే రాత్రి సమయంలో వాహనాల అద్దాలు పగలగొట్టడం, వాహనాలలో ఉన్న బ్యాటరీలు ఎత్తుకొని పోవడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు.

రాత్రి సమయంలో ఒంటిరి మహిళలను ఇబ్బం దులకు గురి చేయడం, ఒంటరిగా వస్తున్న వారిని కొట్టడం ఇలా వారి ఆగడాలకు అంతుపొంతు లేకుండా పోయిందని అన్నారు. కోవూరు శాసనసభ్యరాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవ తీసుకొని వీళ్ళ ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే ప్రజలు బుచ్చిలో తిరగలేరని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యాపారస్తులు ఇలియాజ్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# సోమశిలకు 140 కోట్లతో మహర్దశ : సిఎం చంద్రబాబునాయుడు



**ఆత్మకూరు/ చేజర్ల ఆగష్టు 19 ప్రభాతవార్త** మెట్ట ప్రాంతానికి వరప్రసాదినిగా మారిన సోమశిల జలాశయాన్ని 140 కోట్ల రూపాయాలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేర్కున్నారు.ఈ సందర్భంగా సోమవారం సోమశిల జలాశయాన్ని మంత్రులు,ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ప్రజా వేదికలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం హయాంలో త్రాగునీటి ప్రాజక్టులపై శ్రద్ద చూపకపోవడంతో ఆప్రాజక్టుల మరమ్మత్తుల బారం ప్రస్తుతం తమపైన పడిందని పేర్కున్నారు.సోమశిల గేట్ల మరమ్మత్తులకు 5.40 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు మొత్త రిజర్వాయర్లలలో 9 వందల 83 టిఎంసిలు నిలువ చేసుకోవచ్చునని అన్నారు .ఇప్పటి వరకు 692 టిఎంసిల నీరు నిలువ చేసుకున్నామని తెలియజేశారు. గత 20 సంవత్సరాల తరువాత ఏపిలో ఆగష్టులోనే ప్రాజక్టులు జలకళతో కళకళలాడుతున్నాయని తెలిపారు. వరుణదేవుడు కూడా మనల్ని ఆశీర్వదిస్తున్నాడని అన్నారు. 70 శాతం ప్రాజక్టులో నీళ్ళు వచ్చాయని నీటిని కాపాడుకొని సద్వినియోగం చేసుకోవడం మనందరి బాద్యత అని అన్నారు. సోమశిల జలాశయంలో నీటి నిలువులు నింపేందుకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 40 వేల క్యూసిక్కులు నీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. రాబోయే అక్టోబర్‌నాటికి జలాశయంలో సంపూర్ణంగా నీటిని నింపి ఆయకట్టు చివరి వరకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజక్టులకు మహర్ధశ పట్టిందని అన్నారు. పోలవరం ప్రాజక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తామని ప్రకటించడం సంతోషకరమణి అన్నారు.త్వరలో కాపర్డ్యాం పనులు ప్రారంబిస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఎన్నికలలో ఇచ్చిన హామిల మేరకు ఎన్‌డిఎ ప్రభుత్వం పథకాల అమలుతో ముందుకు సాగుతుందని అన్నారు. మొదటి సంతకం మెగా డిఎస్‌సి ,రైతులకు సంబందించి ల్యాండ్ టైటిల్‌యాక్ట్ రద్దు చేయడం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం హాయంలో భూ భకాసురులు వారి తప్పిదాలను రూపు మాపుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలలో ఫైల్స్ తగబెడుతున్నారని ఇలాంటి చర్యలు ఎట్టి పరిస్దితులలో సహించబోమని తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితులలో వదిలిపెట్టమని హెచ్చరించారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని అదే తరహాలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలియజేశారు.రైతులకు సంబందించిన రైతు భరోసా నిధులు 20 వేల రూపాయాలు తక్షణం విడుదల చేస్తామన్నారు.సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.గత ప్రభుత్వం సర్వే రాళ్ళతో బొమ్మలకు 7 వందల కోట్లు ఖర్చుపెట్టారని అన్నారు. సొంత ప్రయోజనాలకోసం పేపర్ల ప్రకటనలకోసం 403 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు.ఈ డబ్బులో 2 వందలు కోట్లు ఖర్చు చేసి వుంటే కొన్ని ప్రాజక్టులు పూర్తి అయ్యేయని అన్నారు.అలాగే రుషి కొండ కొట్టి వేసి 5 వందల కోట్ల రూపాయాలతోప్యాలెస్ కట్టించుకున్నారని అని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్లను వంద ప్రారంభించామని పేద ప్రజలకు 5 రూపాయాలకే బోజనం పెడుతున్నామని త్వరలో మరికొన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఇసుక పేద ప్రజలకు ఫ్రీగా అందజేస్తామని తెలుగుదేశం,బిజెపి,జనసేన నాయకులు సహకరించాలని ఎన్ని కష్టాలు వచ్చిన పేద ప్రజలకు ఉచితంగా ఇసుక అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలక్టర్ ఓ.ఆనంద్, జిల్లాఎస్‌పి కృష్ణాకాంత్ , జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్,జిల్లా అద్యక్షులు అబ్దుల్ అజీజ్, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,z కావ్యకృష్ణారెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు,కురుగొండ్ల రామకృష్ణా, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు,మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ మున్సిఫల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ,ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశంనాయకులు తాళ్ళూరు గిరినాయుడు, బిజెపి అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, ఆర్‌డిఒ మదులత, జిల్లా అధికారులు,నాయకులు,ప్రజానిధులు పాల్గోన్నారు.

## సోషల్ ఆడిట్‌లో ఏపిఓపై నేతల గరంగరం.



**కలిగిరి, ఆగష్టు19, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలో సోమవారం జరిగిన సోషల్ ఆడిట్‌లోయన్నార్‌జియస్ అదికారులపై నాయకులు పిర్యాదులు చేశారు. దీనితో సోషల్ ఆడిట్ ఇబ్బందికరంగా మారిందంటూ నాయకులు సహకరించాలంటూ వచ్చిన అదికారులు నాయకులకు విజ్ఞప్తి చేశారు. మండలం లోని 23పంచాయితీల్లో యన్నార్‌జియస్ సోషల్ ఆడిట్ 2..8..2924నుండి 18..8..2024వరకు జరిగింది. 23పంచాయితీల పరిదిలలోని 56గ్రామాలలో జరిగిన ఉపాది హామీ పనులకు సంభందించిన పనులపై ప్రభుత్వం సోషల్ ఆడిట్ నిర్వహింఒచగా పలు పంచాయితీలలో అవకతవకలు జరిగినట్లు గ్రామాలల్లో ఆడిట్ జరిపిన సిబ్బందినివేదికలు తయారు చేశారు. ఈనివేదికలను మండల ఆడిట్లఓ చదివి వినిపించగా కొందరు నాయకులు ఎపిఓపై జిల్లా ఆడిట్ అదికారులపై పిర్యాదులు చేశారు.ఇది ఇలాఉంటో మండలంలోజరిగిన సోసల్ ఆడిట్‌కి కొందరు పీల్డ్‌అసిస్టెంట్లు హాజరుకాలేదు.జిల్లాప్రోసిడింగ్ అదికారివి. విజయ లక్ష్మి, వెంకటరెడ్డి,వేణుగోపాల్ గాయిత్రి, యంపిడిఓ రంగసుబ్బరాయుడు, ఎపిఓ శ్రీనివాసులు సంభందిత అదికారులు పాల్గొన్నారు.

## కోనలో శ్రావణ పౌర్ణమి వేడుకలలో ఎమ్మెల్యే కురుగోండ్ల దంపతులు



**పెంచలకోన(రాపూరు),ఆగష్టు19ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో సోమవారం నిర్వహించిన శ్రావణ పౌర్ణమి వేడకలలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆయన సతీమణి సింధూలు పాల్గొన్నారు. కోనకు వచ్చిన ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దంపతులకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వారి ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణమండపంలో ఆలయ వేదపండితులు వారికి వేదమంత్రల తోఆశీర్వఛనాలు అందజేసి స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణదంపతులకు ఆధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహించిన లక్ష తులసీ ధళార్చన,కుంకుమ పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ కె. విజయ సాగర్ బాబు, టిడిపి మండల ఆద్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ పాలకమండలి సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్ తదితరులున్నారు.

## కోనలో స్వర్ణ గరుడవాహనంపై పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి


**పెంచలకోన(రాపూరు),ఆగష్టు19ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రావణ పౌర్ణమి సందర్బంగా సోమవారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి స్వర్ణ గరుడవాహన సేవ నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు,పుష్పాలంకరణ నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా అలంకరించిన స్వర్ణ గరుడ వాహనంపై వుంచి కోనలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా భాజా భజంత్రీలు, గిరిజన వాయిద్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వర్ణ గరుడవాహనంపై విహరిస్తున్న గోవిందునిచూసిన భక్తులు పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలు చేస్తూ స్వామి వారి క్షేత్రోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారికి నిర్వహించిన బంగారు గరుడవాహన సేవలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,ఆయన సతీమణి సింధుతో పాటు రాపూరు మండల టిడిపి కన్వీనర్ దందోలు వెంకటేశ్వర రెడ్డి, నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, మాజీ పాలకమండలి సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్ తదితరులున్నారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కె.విజయ సాగర్ బాబు పర్యవేక్షించారు.

## వైభవంగా శ్రీ ప్రసన్నుడి గరుడ సేవ



**బిట్రగుంట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి శ్రావణ పౌర్ణమి గరువ సేవ ఉత్సవం సోమవారం జరిగింది. ప్రతి నెల టిటిడిలో మాదిరిగానే పౌర్ణమి రోజున గరుడ సేవోత్సవం నిర్వహిస్తుండటం తెలిసిందే. ఈ గరువ సేవ మహోత్సవానికి ఉభయకర్తలుగా హైదరాబాద్‌కు చెందిన మచ్చ రాముడు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఉత్సవ ఏర్పాట్లు ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ పర్యవేక్షణలో జరిగాయి.

## జియో, ఎయిర్‌టెల్ రీచార్జ్ ధరల్ని వెంటనే తగ్గించాలి



**కావలి రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** బిఎస్ఎన్ఎల్ మినహా జియో, ఎయిర్‌టెల్ రీచార్జ్ ధరలు గత రెండు సంవత్సరాల నుంచి విపరీతంగా పెంచుతున్నారని వీటి రీచార్జ్ ధరలు వెంటనే తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి డిమాండ్ చేశారు. కావలి సిపియం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాల్యాద్రి మాట్లాడారు. గతంలో జియో సంవత్సరానికి 2 వేల రూపాయలు రీచార్జ్ ధర వుండగా ఇప్పుడు 3600 రూపాయలుపైన పెంచడం జరిగిందన్నారు. ఎయిర్‌టెల్ రీచార్జ్ ధరలు నాలుగు నెలల క్రిందట 84 రోజులకు 520 రూపాయలు ఉండేదని ఇప్పుడు 860 రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ అధిక రీచార్జ్ ధరలు ఫోన్ వినియోగదారుల మీద విపరీతమైన భారం పడుతుందన్నారు. ఒక పక్క నిత్యావసర వస్తువులు అధిక ధరలతో కొనుగోలు చేయలేక మరో పక్క సమాచార అవసరాల కోసం వాడే రీచార్జ్ ధరలు విపరీతంగా పెంచడం అన్యాయమని మండిపడ్డారు. శాటిలైట్ నెట్‌వర్క్ అంతా ప్రభుత్వ ఆధీనంలో వుండి వీరు కేబుల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకుని వినియోగదారుల మీద విపరీతమైన రీచార్జ్ ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జియో, ఎయిర్‌టెల్ తదితర కంపెనీలపై చర్యలు తీసుకుని రీచార్జ్ ధరలను తక్షణం తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ధరలను తగ్గించే విషయంలో కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో కావలి మండల కార్యదర్శి యం.రాధాకృష్ణయ్య, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కావలి రూరల్ పిఎస్ సర్కిల్ ఇన్‌స్పెకర్‌గా గుడి రాజేశ్వరరావు

**కావలి రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా గుడి రాజేశ్వరరావు సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఇంటిల్జెన్స్ విభాగంలో, చిలకలూరిపేట సిఐగా పనిచేసి గుంటూరు విఆర్ నుండి కావలి రూరల్ సిఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ గుడి రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి హింసాత్మక సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఏరియాలో బీట్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎటువంటి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆన్‌లైన్ మోసాలకు ఎవరైనా పాల్పడితే వారిపై నిఘా వుంచి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుందని తెలిపారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వారి కార్యకలాపాలకు ఎటువంటి భంగం కలిగించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.

## వంద రోజుల్లో హౌసింగ్ లక్ష్యాలు పూర్తికావాలి



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో హౌసింగ్ సంబంధించిన లక్ష్యాలు నూరుశాతం వంద రోజుల్లో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం గృహ నిర్మాణాలకు సంబంధించి మండల గృహ నిర్మాణ ఏఈ, ద్వామా ఏపీవోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ వంద రోజుల్లో 901 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రధానంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పనిదినాలను కూలీలకు కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవతో ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ



**ముత్తుకూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవతోనే నెల్లూరు నుంచి బ్రహ్మదేవి మీదుగా పోలంరాజుగుంటకు ఆర్టీసి బస్సులు పునరుద్ధరణ చేయడం జరిగిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసి అధికారులు పోలంరాజు గుంటకు, నెల్లూరు నుంచి బ్రహ్మదేవి మీదుగా రూట్‌ను సోమవారం పరిశీలించారు. అలాగే పోలంరాజుగుంట నుంచి పంటపాలెంకు వెళ్లి మరల పంటపాలెం నుంచి పోలంరాజుగుంట వెళ్లి బండ్లపాలెం మీదుగా నెల్లూరుకు చేరుకుంటుందని, బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కొన్ని సంవత్సరాల నుంచి బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు విద్యార్థులు నానా ఇబ్బందులు పడ్డారని ఈ విషయాన్ని ఎమ్మెల్యే సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళడంతో ఆయన వెంటనే స్పందించి బస్సును ఏర్పాటు చేయడం హర్షనీయమని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగ ద్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం



**జలదంకి, ఆగష్ట్19, ప్రభాతవార్త:** జలదంకి మండలం చినక్రాక శ్రీపర్వతవర్దిని సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయ ద్వజస్తంబ ప్రతిష్టాపన సోమవారం వైభవంగ జరిగింది.ఆలయంలోని స్తామివారి సన్నిదిఎదుట భక్తుల శివనామ స్మరణ మారమ్రోగుతుండగ వేదపండితులు చక్రవర్తి ఆచార్యుల బృందం శాస్త్రోక్తంగ నిర్వహించారు. తెల్ల వారుజామునుంచే యంత్ర ప్రతిష్ట, రత్నన్యాసం, మహాగణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామిదక్షిణామూర్తి , దత్తాత్రేయ, నాగేంద్రుడు,జంట నాగేంద్రుల విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి వంటి ఆద్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్దల నడుమ సాగింది అనంతరం గోమాత ప్రదక్షణతో మొదలైన ప్రతిష్టా మహోత్సవం మంత్రోశ్చరణల మద్య కన్నుల పండుగగ సాగింది. కలశాలలోని పవిత్ర జలాలను రాగినాణేలను ఉంచి పూజలు చేశారు.ఈసందర్భంగ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి ,అమ్మవార్లకు కాయా, కర్పూరాలు సమర్పి ంచి మొక్కుకున్నారు.చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగ గ్రామంలో ఆద్యాత్మిక శోభ సంతరించుకుంది.షుమారు 300ఏళ్ళ నాటి చరిత్ర కలిగిన ఈ ఆలయంలో పూజలు నిర్వహింస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.రాత్రవేళ స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగ జరిపారు.ఈసందర్భంగ ఉదయంనుంచే అల్పాహారం, మద్యాహ్నబోజన ఏర్పాట్లు చేశారు.ఆలయ సిద్దాంతి వాకాని లక్ష్మీనరసింహస్వామి పర్యవేక్షణలో సాగిన ఈ దివ్యకార్యక్రమంలో గ్రామ పెద్దలు గొర్రిపాటి యలమందారెడ్డి, శివారెడ్డి,అంజిరెడ్డి,దేవిరెడ్డి కామేశ్వరరెడ్డి,ట్రస్టి భాధ్యులు ప్రభాకర్,మనోహర్ తదితరులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ పకడ్బంది ఏర్పాట్లు చేసి అందరి మన్ననలను పొందారు.

## డిప్యూటీ సియం వీడియో కాన్ఫెరెన్స్‌కి హాజరైన మండల అధికారులు



**కలిగిరి, ఆగష్టు19, ప్రభాతవార్త;** డిప్యూటిసియం పవన్‌కల్యాణ్ వీడియోకాన్ఫెరెన్స్‌కు కలిగిరి మండల అధికారులుహాజరైనారు.మండలంలోని అందరూ అధికారులు,పంచాయితీ కార్యదర్సిలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 2024సంవత్సరానికి పంభందించిన గ్రామీణ ఉపాదిహామీ పనులపై, పంచా యీలకు సంభందించిన అభివృద్ధి పనులపై ఈనెల23న అన్ని గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు నిర్వహించాలని డిసియం వీడియో కాన్ఫెరెన్లఓ తెలియ జేశారని యంపిడిఓ రంగసుబ్బరాయుడు తెలిపారు.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా రాఖీ వేడుకలు



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా కోవూరులోని వైసీపీ కార్యాలయంలో సోమవారం రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వైసీపీకి సంబంధించిన జెడ్పీటీసీ , ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైసీపీ మహిళా నేతలు, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి డి. నిరంజన్‌బాబురెడ్డికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## అక్రమ ఇసుక రవాణా అరికట్టండి



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీ సమీపంలో ఉన్న పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచి తమ పొలాల మీదుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, దీనిని అరికట్టాలని కోరుతూ ఆ ప్రాంత గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ నిర్మలానంద బాబాకు వినతిపత్రం అందజేశారు. తమ పొలాల మీదుగా ఇసుక ట్రాక్టర్లు పోవడం వలన తమకు ఇబ్బందిగా ఉందని ఈ సందర్భంగా వారు తహసీల్దార్‌కు విన్నవించారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ వెంటనే ఈ విషయాన్ని పరిశీలిస్తానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లోక్ సాయి, మస్తానయ్య, శ్రీను, రామయ్య, వెంకటరమణయ్య, తదితరులు ఉన్నారు.

## ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే



**ఉదయగిరి,ఆగష్టు 19,ప్రభాతవార్త:** ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్బంగా పలు శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు.ఈ సందర్బంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అధికారులతో మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో ఉన్న ఇబ్బందులు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం మీద జరుగుతున్న ఉపాధి కూలీల పనులను గూర్చి ఆరా తీశారు ఖర్చు పెట్టే ప్రతి రూపాయి కచ్చితత్వంతో ఖర్చు చేయాలని ఉపయోగకరమైన పనులు జరిగే విధంగా గ్రామాలలో గ్రామసభలో నిర్వహించి ఏ పనులను ఉపాధి హామీ పథకంలో చేర్చాలో గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేయించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ ఎంపీడీవో సిడిపిఓ ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి ప్రభుత్వ గ్రంధాలయానికి సొంత భవనం లేకపోవడం బాధాకరం



**కావలి రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ప్రభుత్వ గ్రంధాలయం శాఖకు సొంత భవనం లేకపోవడం బాధాకరమని బిసి ఐక్యత భవన అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ తెలిపారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌కు బిసి ఐక్యత భవన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అద్దంకి ప్రభాకర్ మాట్లాడుతూ కావలిలో ప్రభుత్వ శాఖ గ్రంధాలయం అద్దె భవనంలో వుండటం వల్ల తరచుగా మారడంతో గ్రంధాలయ పాఠకులకు అసౌకర్యానికి, ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్ధులకు సంబంధించి మెటీరియల్ కనిపించకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే కోల్‌కతాకు చెందిన రాజారామ్మోహన్‌రావు ఫౌండేషన్ సొంత నిధులతో భవనం నిర్మించేందుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. మున్సిపాల్టీ వసూలు చేస్తున్న ఇంటి పన్నులో 8 శాతం గ్రంధాలయ అభివృద్ధికి వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కావలి పట్టణంలో ప్రభుత్వ గ్రంధాలయానికి సొంత భవన నిర్మాణానికి కొత్తగా వచ్చిన ప్రభుత్వమైనా కృషి చేసి పాఠకులకు సామాజిక విజ్ఞానాన్ని అందించాలని కోరారు. సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఆర్డీవో శీనానాయక్ సానుకూలంగా స్పందించి త్వరలో గ్రంధాలయానికి సొంత భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరిటి గోవిందు, మధు, ఆవులమంద శ్రీనివాసులు చిన్ని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా అర్జీలు స్వీకరించిన టిడిపి నాయకులు



**ఉదయగిరి,ఆగష్టు 19,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో అధికారులకు సమస్యను పరిష్కరించాలని టిడిపి నాయకులు చెంచుల బాబు యాదవ్ మండల కన్వీనర్ బయన్న యాదవ్ అధికారులకు తెలిపారు.ఈ సందర్బంగా చంచల్ బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమాన్ని ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు సోమవారం నాడు సంబంధించిన తాసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పట్ల ప్రజలు చాలా కాలం నుండి ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ ప్రభుత్వంలో అరకొర సదుపాయాలతో ప్రజలను అంధకారంలో నిట్టారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సమస్యలను పరిష్కరించే దిశగా ప్రణాళికలను రూపొందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంప్యూటరైజేషన్ ప్రక్రియ వేగవంతం



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** జిల్లాలోని 78 సహకార ప్రాథమిక సొసైటీల్లో కంప్యూటరైజేషన్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని, పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన పడుగుపాడు సహకార సొసైటీ , పేడూరు సహకార సొసైటీల్లో ఈ ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చిందని జిల్లా సహకార శాఖ అధికారి పి. గుర్రప్ప అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘంలో సోమవారం ఆయన ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియపై పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 78 సహకార సొసైటీల్లో 3,37,618 మంది సభ్యులుగా ఉన్నారన్నారు. ఇందులో పక్కాగా భూములు ఉన్న వారు 51805 మాత్రమే ఉన్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కంప్యూటరైజేషన్ ప్రక్రియకు సొసైటీ పరిధిలో ఉన్న సభ్యులు తమ ఫోటోతో పాటు ఈకేవైసీ , ఆధార్ కార్డు, భూమికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. దీనికి సంబంధించిన ఏమైనా సమాచారం కావాలంటే సంబంధిత సొసైటీలకు సంబంధించిన సీఈవోలను సంప్రదించాలన్నారు. అక్టోబర్ 2వ తేది నాటికి ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తికావడం జరుగుతుందన్నారు. ఇండియాలోనే మన రాష్ట్రం ఈ ప్రక్రియలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. పూర్తిస్థాయిలో సొసైటీలు ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తయితే బ్యాంకులతో అనుసంధానం ఏర్పడుతుందన్నారు. తద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే కాకుండా పారదర్శకత ఉంటుందన్నారు. గతంలో మాదిరిగా ఎటువంటి అవకతవకలు జరిగే అవకాశం ఉండదన్నారు. జిల్లాలోని 78 సొసైటీల్లో డీసీసీబీ పరిధిలో 46 సొసైటీలు, ప్రకాశం పరిధిలో 14 సొసైటీలు, మిగిలిన 18 సొసైటీలు వివిధ బ్యాంకుల పరిధిలో ఉన్నాయన్నారు. ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియపై ప్రతి రోజూ జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో ప్రతి సొసైటీకి సంబంధించి సర్వసభ్య సమావేశం నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. సొసైటీలోని సభ్యులు మృతిచెందితే వారికి సంబంధించిన పూర్తి వివరాలను నిశిత పరిశీలన చేపట్టి అటువంటి వారిని తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన పడుగుపాడు , పేడూరు సహకార సొసైటీల్లో ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తి కావచ్చిందని, దీనిపై ఏమైనా సందేహాలు ఉంటే రైతులు సంబంధిత సీఈవోలను సంప్రదించాలన్నారు. ఈ సమీక్షలో సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కె. సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, కోఆపరేటివ్ రిజిస్ట్రార్లు సుబ్బరామిరెడ్డి, శివ, సూపర్‌వైజర్లు సురేష్‌రెడ్డి, రమేష్, తదితరులు ఉన్నారు.

## కంప్యూటరైజేషన్ ప్రక్రియకు సభ్యులు సహకరించాలి



**కోవూరు , ఆగస్టు 19 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీలో సోమవారం కోవూరు సహకార బ్యాంక్ పరిధిలో ఉన్న 14 సహకార సొసైటీలకు సంబంధించిన పర్సన్ ఇన్‌చార్జిలు, సొసైటీ సీఈవోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు సహకార బ్యాంక్ మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం పడుగుపాడు సహకార సొసైటీకి సంబంధించిన కంప్యూటరైజేషన్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని , సంఘంలో సభ్యత్వం తీసుకుని ఇప్పటివరకు ఎటువంటి లావాదేవిలు జరపని సభ్యులు సంఘ సభ్యునిగా కొనసాగాలంటే తమ యొక్క రికార్డులను వెంటనే డిజిటలైజేషన్ చేయించుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఆధార్ కార్డు, పాస్ పుస్తకం జెరాక్స్, పాన్ కార్డు, ఫోన్ నెంబర్‌తో రెండు ఫొటోలను సంబంధించిన సొసైటీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 14 సొసైటీలకు సంబంధించిన పర్సన్ ఇన్‌చార్జిలు, సీఈవోలు ఉన్నారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**వరికుంటపాడు,ఆగష్ట్19,ప్రభాతవార్త ః** ఎస్‌సి,ఎస్‌టి రిజర్‌వేషన్ల వర్గీకరణకు సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగ ఈ నెల 21న తలపెట్టిన భరత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చీదర్ల కొండయ్య కోరారు.బుధవారంనాడు నియోజకవర్గంలో ప్రతి మండలంలోను మాలమాహానాడు ఆద్వర్యంలో ఈబంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్జప్తిచేశారు రాజ్యాంగాన్ని బలహీనపరచి రిజర్వేషన్లను తొలగించి ఎస్‌సి,ఎస్‌టిలను ఆర్ధికంగ సామాజికంగ అణచివేసే కుట్రలను అంబేత్కర్ వాదులందరు ఏకమై తిప్పి కొడదామని ఆయన పిలుపునిచ్చారు.కాబట్టి ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఈబంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని మాలమహానాడు చీదర్ల కొండయ్య కోరారు.

## నారాయణకు రాఖీలు కట్టిన పొదుపు మహిళలు

**నెల్లూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా నెల్లూరు నగరంలోని పొదుపు మహిళలు మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయానికి పెద్ద ఎత్తున పొదుపు మహిళలు అక్కడికి చేరుకుని నారాయణ సార్.. మీరే మాకు రక్ష అంటూ వారు మంత్రికి రాఖీలు కట్టారు. నారాయణ సైతం సంతోషంగా రాఖీలు కట్టించుకుని ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం వారిని ఆశీర్వదించారు.

## కోనలో వైభవంగా లక్ష తులసీధళార్చన..కుంకుమ పూజ



**పెంచలకోన(రాపూరు),ఆగష్టు19ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో సోమవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా స్వయంభువుగా వెలసి వున్న శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి లక్ష తులసీ ధళార్చన, కుంకుమ పూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆధిలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం స్వామి వరి నందనవనంలోని మండపంలో వేదపండితుల వేధ మంత్రోచ్ఛరణలతో వైభవంగా లక్ష తులసీ ధళార్చన, కుంకుమ పూజా కార్యక్రమాలనుపెద్ద ఎత్తున భక్తులు సామూహికంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజనవసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కె. విజయ సాగర్ బాబు పర్యవేక్షించారు. స్వామి వారికి నిర్వహించిన లక్ష తులసీ ధళార్చన,కుంకుమ పూజలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆయన సతీమణి సింధూ పాల్గోన్నారు.ఎమ్మెల్యే వెంట రాపూరు మండల టిడీపి ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, మాజీ పాలకమండలి సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్ తదితరులున్నారు.

## మున్సిఫల్ కార్యాలయంలో రాఖి పండుగ సంబరాలు



**బుచ్చి ఆగష్టు 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కార్యాలయంలో రాఖి పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి.కార్యాలయం సిబ్బంది, పొదుపు మహిళలు పెద్దఎత్తున కమీషనర్ రమణబాబుకు రాఖి కట్టి మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కమీషనర్ రమణబాబు మాట్లా డుతు అందరికి రక్షాబందన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో మహిళలతో కళకళలాడింది.

## కుమార్ రాజా, నాగభూషణంల మీద చర్యలు తీసుకోండి



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని ప్రాంగణంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ లవన్నని కలిసి ఏపీ దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎ కుమార్ రాజా, నాగభూషణంల మీద చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా తెలిపారు. వివరాలలోకి వెళితే ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా తయారవుతున్న ట్రై సైకిళ్లను గత సంవత్సరం నుండి నిలిపివేసి అర్హులైన దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న నెల్లూరు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ అధికారి నాగభూషణం మీద విచారించి చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఇక్కడ ట్రైసైకిళ్ల తయారీకి విడిభాగాలు సరఫరా చేస్తామని మయూర్ అసోసియేట్స్ హైదరాబాద్ వారు టెండర్లో పాల్గొని అర్హత పొంది ఉన్నారు. వారితో విడిభాగాలను తెప్పించుకుని కొన్ని నెలలు ట్రై సైకిళ్లను తయారు చేసి సుదూర ప్రాంతాల నుండి వచ్చే అర్హులైన దివ్యాంగులకు అందజేయడం జరుగుతుండేది. కానీ కాలక్రమేణా కాసులుకు కక్కుర్తికి అలవాటు పడి దివ్యాంగుల అభివృద్ధికి, సంక్షేమాన్ని గాలికి వదిలేసి ట్రై సైకిళ్ల తయారీని సంవత్సర కాలంగా నిలుపుదల చేశారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎ కుమార్ రాజా దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదు. ఎప్పటికప్పుడు దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్, అసిస్టెంట్ డైరెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో గత ప్రభుత్వంలో పలుమార్లు స్పందనలో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ నేటికి చర్యలు లేవు. అసలే దివ్యాంగులు నడవలేక, కనపడక, వినపడక ఎవరో ఒకరి సాయంతో కార్యాలయాలకు రావటం ట్రై సైకిళ్లు లేవు అని చెప్పటం నిత్యం జరుగుతూనే ఉంది. నాగభూషణం ఒక అడుగు ముందుకు వేసి దివ్యాంగుల పట్ల చులకన భావంతో నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారు. దీని మీద చర్యలు తీసుకోవటానికి ప్రస్తుతం శాశ్వత అసిస్టెంట్ డైరెక్టర్ లేకపోవడం కూడా దివ్యాంగులకు శాపమే అయింది. ఈ కార్యక్రమంలో కూనపరెడ్డి, అరుణ, ఎం. రాములమ్మ, షేక్ రజియా, వినయ్, అనిల్, ఓ. సాంబ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు , ఆగష్టు 19 ప్రభాతవార్త :** మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పంచాయతీ రాజ్ శాఖలో పనిచేసే అధికారులు తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. విజయవాడ నుంచి ఆయన సోమవారం జిల్లా వ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి ఏ స్థాయిలో ఉన్నా సహించేది లేదన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే తపనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కోవూరులో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవో శ్రీమరి, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ రాజ్ డీఈ గౌతమ్, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, డ్వామా ఏపీవో సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి విగ్రహా ప్రతిష్ఠ



**ఉదయగిరి,ఆగష్టు 19,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం కృష్ణంపల్లి గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో సీతారామ సమేత విగ్రహాలను ప్రతిష్ఠించారు.మూడు రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రామయ్య ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు.మూడో రోజు అయిన సోమవారం నాడు బండలాగుడు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు

## వైభవంగా విశ్వక్సేన పూజ



**కోవూరు , ఆగష్టు 19 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి పవిత్రోత్సవాలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహ వాచనం, వాస్తు హోమం, అంకురార్పణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శివుని కామాక్షమ్మ, వారి కుమారుడు సందీప్‌రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి. నివాసంలో ఘనంగా రాఖీ వేడుకలు



**కోవూరు , ఆగష్టు 19 ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి. నివాసంలో సోమవారం రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వైసీపీకి సంబంధించిన జెడ్పీటీసీ , ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైసీపీ మహిళా నేతలు ప్రసన్న కుమార్‌రెడ్డికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అన్నా క్యాంటీన్ నిర్వహణకు బల్లి శ్రీరమ్య విరాళం



**అనంతసాగరం, ఆగస్ట్ 19 ప్రభాతవార్త :** అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్ట్ జలాశయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. అనంతరం రామాలయ ప్రాంగణంలో ప్రజావేదిక నిర్వహించారు. ఈసందర్భంగా సోమశిలకు చెందిన బల్లిచంద్రశేఖర్ కుమార్తె బల్లిశ్రీరమ్య అన్నా క్యాంటీన్ నిర్వహణకు 20వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా బల్లి శ్రీరమ్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.

## ముఖ్యమంత్రి ప్రకటనతో మర్రిపాడు మెట్టరైతు ముఖాల్లో చిరునవ్వు



**మర్రిపాడు, ఆగస్ట్19ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమశిల జలాశయాన్ని సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన్ని సోమశిల ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్ (ఉత్తర కాలువ) ను పరిశీలించారు. సోమశిల హైలెవల్ కెనాల్ 2014లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసి నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి , ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి విశేషంగా కృషి చేశారు. ఫేస్-1 కింద మర్రిపాడు మండల పరిధిలోని పడమటినాయుడుపల్లి, పొంగూరు వద్ద బాలెన్సింగ్ రిజర్వాయర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన నిర్మాణపనులు కూడా కొంతమేరే జరిగాయి. 2019-24 మధ్య కాలంలో జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఫేస్-1 పనులు భూసేకరణకు సంబంధించిన కార్యకలాపాలకు విఘాతం ఏర్పడి ఈ రెండు ప్రాంతాల్లో పనులు అర్ధాంతరంగా



నిలిచిపోయాయి. ఫేస్-2కింద కంపసముద్రం చెరువు వద్ద బాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను ప్రారంభించారు. సోమశిల హైలెవల్ కెనాలకు సంబంధించి కీలకంగా ఉన్న పడమటినాయుడు పల్లి, పొంగూరు రిజర్వాయర్ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయి ఫేస్-2లో కంపసముద్రంలో పనులు ప్రారంభం కావడం పట్ల మర్రిపాడు మెట్టరైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. 2024 ఎన్నికల సమయంలో ఈ ప్రాంత రైతులు ఇదే బాధను ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. రానున్న మన ప్రభుత్వంలో ఈ ప్రాంత చిరకాల కోరిక అయిన హైలెవల్ కెనాల్ పనులను వేగవంతం చేసి బంగారు పంటలు పండే మెట్ట భూములకు సోమశిల జలాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన 3నెలల వ్యవధిలోనే సోమశిల ప్రాజెక్ట్ సందర్శనా సమయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నోటి గుండా మర్రిపాడు రైతులకు శుభవార్తను అందించడంలో రామనారాయణరెడ్డి చూపిన చొరవ ప్రశంసనీయమని రైతులు అభిప్రాయపడుతున్నారు. పడమటినాయుడుపల్లి, పొంగూరు హైలెవల్ కెనాల్ పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా నిర్మాణాలు పూర్తిచేయాలని , ఈ ప్రాంతంలో ఉన్న 20వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఇందుకు సంబంధించి సోమశిల జలాశయ హైలెవల్ కెనాల్ ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామని చంద్రబాబు నాయుడు ప్రజావేదికలో చెప్పడంతో మర్రిపాడు మెట్టరైతుల ముఖాల్లో ఆనందం , చిరునవ్వు వెల్లివిరిసింది. మర్రిపాడు మండల రైతాంగం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి, ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి , మర్రిపాడు మండల రైతులు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసిన మేకపాటి సోమశిల ప్రాజెక్ట్ పరిశీలనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సోమశిలలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా పలకరించి సాదరంగా ఆహ్వానించడంతో చంద్రశేఖర్‌రెడ్డి తన్మయత్వం పొందారు.

## రాళ్లపాడు ప్రాజెక్టు సమస్యలపై సిఎం విన్నవించిన ఎమ్మెల్యే



**కందుకూరు, ఆగష్టు 19, ప్రభా వార్త :** నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందించే రాళ్లపా డు రిజర్వాయర్ సమస్యలు పరిష్కరించి రైతులను ఆదుకోవాలని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడుకు విన్నవించారు. సోమవారం సోమశిల ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే ఇంటూరి కలిసి రాళ్లపాడు సమస్యను ప్రస్తావించారు. గత కొన్నేళ్లుగా రాళ్లపాడు రిజర్వాయర్‌కు, సోమశిల నుంచి రావాల్సిన 1.5 టీఎంసీల నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గొట్టిపాటి కొండపనాయుడు కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని పేర్కొన్నారు. అలాగే రాళ్లపాడు నీటి నిల్వ సామర్థ్యం 1.5 టీఎంసీలు కాగా, పూడిక పెరిగిపోవడంతో ఒక టీఎంసీ నీరు కూడా నిల్వ ఉండటం లేదని తెలిపారు. అలాగే రిజర్వాయర్ కింద కాలువలను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా గేట్ల నిర్వహణ, తగినంత మంది సిబ్బంది నియామకం, అసంపూర్తిగా ఉన్న రాళ్లపాడు ఎడమ కాలువ పనులు తదితర విషయాలను కూడా ఎమ్మెల్యే నాగేశ్వరరావు సీఎంకు వివరించారు. దానికి చంద్రబాబునాయుడు స్పందిస్తూ ఎమ్మెల్యే చెప్పిన సమస్యలపై దృష్టి పెట్టి అసంపూర్తి పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. రాళ్లపాడు రైతులకు ఖచ్చితంగా మేలు జరిగేలా చర్యలు తీసుకుందామని నాగేశ్వరరావుకు హామీ ఇచ్చారు.

## విపిఆర్ యువసేన ఆధ్వర్యంలో అన్నదానం



**నెల్లూరు,ఆగష్టు19ప్రభాతవార్త.వైద్యం :** నగరంలోని దర్గామిట్టలో వున్న స్థానిక సర్వజన ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి యువసేన నిర్వాహకుడు అరవింద్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ పౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న విపిఆర్ యువసేన తరపున ఇటువంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భవిష్యత్తులో ప్రతి వారంప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. భవిష్యత్తులో విపిఆర్ యువసేన తరపున వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహి ంచను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధీర్,ప్రసాద్, గణేష్, సుమన్, భూపేష్, హరికృష్ణ, సునీల్,పవన్ తదితరులున్నారు.

## పి.జి.ఆర్.ఎస్ అర్జీలను పరిష్కరించండి-సూపరింటెండెంట్ ఇంజనీర్



**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 19,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను(పి.జి.ఆర్.ఎస్) నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్.ఈ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.కమాండ్ కంట్రోల్ విభాగం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలను పరిష్కరించాలని ఎస్.ఈ సూచించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ -6,టౌన్ ప్లానింగ్ -2,పబ్లిక్ హెల్త్ -2,హౌసింగ్ -4 మొత్తం -14 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు,సూపరింటెండెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## స్త్రీమూర్తులందరు లలితాస్వరూపులే రాజరాజేశ్వరనాందస్వామి



**సంగం ఆగష్టు 19 ప్రభాతవార్త :** సంగం తిరమనకొండపైన కొలువైవున్న శ్రీరాజరాజేశ్వరీ దేవి,శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణపౌర్ణమి సందర్భంగా కలశపూజను పీఠాదిపతులు రాజరాజేశ్వరనాంద స్వామి నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి షోడశలక్ష్మీ,నారాయణ కుంకుమార్చన, శ్రీలలితాయజ్ఞం వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో పాల్గోన్న స్త్రీ మూర్తులను సుహాసిని పూజలను, పీఠాదిపతులు రాజరాజేశ్వరానందస్వామి నిర్వహించారు. అనంతరం ప్రముఖ లలితా ఉపాసకురాలు ఉషశ్రీ మాస్టర్ చే రాఖి కట్టి సమాజంలో స్త్రీలందరు లలితా స్వరూపులేనని సమాజం అభివృద్ధికి శాంతి స్థాపనకు కృషి చేయాలని అన్నారు.ప్రతి స్త్రీలో దైవశక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. అనంతరం శ్రీవిద్యా ఉపాసకులతో అగ్రగణ్యులు శ్రీహయగ్రీవాచార్యులు,జయంతి సందర్భంగా గురుపూజ నిర్వహించారు. భక్తులకు తీర్ధప్రసాదాలు,ఆశీర్వచనం,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి



**చేజర్ల ఆగష్టు 19 ప్రభాతవార్త :** బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీదర్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం చేజర్ల మండలానికి విచ్చేసిచేజర్లలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే ఆదూరుపల్లి బస్టాండ్ సెంటర్‌లో బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎన్నె అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యకర్తలు ప్రజలలో అభివృద్ధి పథకాలను చేరువ చేయాలని సూచించారు.అలాగే పార్టీకి సంబందించిన అన్ని అనుబంధ కమీటిలు పూర్తి చేయాలని, అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాలను త్వరలో ప్రారంబించాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో పది బిజెపి కుటుంబాలు పార్టీలో చేరగా వారిని పార్టీలోకె సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో బిజెపి మండలాద్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి, సీనియర్‌నాయకులు బత్తల కృష్ణయ్య ,కుంకు బాలయ్య నాయుడు, తెల్లపాటి వెంకటరామానాయుడు, బిజెపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## మా కంపెనీని తెరవండి అంటూ ఉద్యోగులు, కార్మికులు, కలెక్టరేట్ ఎదుట ధర్నా



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల ప్రజలు పరిష్కార వేదికకు ఇందుకూరుపేట గ్రామం నందు గల ఎంఎస్ స్టార్ ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సమస్తలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున వచ్చి కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. నెల్లూరు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు తమపై దాడులు నిర్వహిస్తున్నారని నిబంధనలు సక్రంగా నిర్వహిస్తున్నామని అయినప్పుటికి కంపెనీ పై కొందరు అసూయ చెంది కంపెనీ అబాసుపాలు చేయాలని దురుద్దేశంతో బోగస్ ఫిర్యాదులు సృష్టించి వాటిని నెల్లూరు పొల్యూషన్ కంట్రోల్ వారిని పంపి వారిని ప్రలోభ పెట్టి తమ పై తనిఖీలు చేయించి వివిధ ఆరోపణలపై కంపెనీ ఈ నెల 8వ తేది నుండి కంపెనీ మూసివేసారని ఆ రోజు నుండి ఇప్పటి వరకు మొత్తం వందలాది పనిచేస్తున్న కార్మికులు మొత్తం ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రత్యేకమైన దిశలో కంపెనీలో పొల్యూషన్ కంట్రోల్ నెల్లూరు వారు ఎక్కడ జరిగిన విధంగా తమ పై ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నారని కొత్త మేనేజ్మెంట్ వచ్చి కనీసం ఆరు మాసాలు కాకపోయినా కంపెనీ పూర్తిగా మూసివేయడుటకు పన్నాగంతో కొందరు వ్యక్తులు కృషి చేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే వేల కుటుంబాలు జీవనాదారలు కోల్పోయే ప్రమాదం ఉందని కలెక్టర్ తమ ఆవేదనను గురించి తమకు న్యాయం చేయించాలని నెల్లూరు పొల్యూషన్ కంట్రోల్ బడా అధికారులు మాత్రమే కంపెనీని ముగించి వేల కుటఉంబాలు రోడ్డు మీద పడేటట్టు కృషి చేస్తున్నారని కానీ ఈ కంపెనీ గురించి చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు ఎలాంటి ఆక్షేపణలు అభ్యంతరాలు తెలియజేయట్లేదని తమ కంపెనీపై ఎంతో సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. అందువల్ల కలెక్టర్ ఆ విషయం పరిశీలించి ఉద్యోగుల కొరకు చేకూర్చవల్సిందిగా తమపై లోపాలు ఉంటే వాటిని నివృత్తి చేయించి కంపెనీని పురోగతి ద్వారా ఉద్యోగులను కాపాడుటకు తమ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## సోమిరెడ్డి దంపతుల రుద్రాభిషేకం



**మనుబోలు, ఆగష్టు 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేటు వద్ద విశ్వనాథ స్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, ఆయన సతీమణి జ్యోతమ్మ దంపతులు విశ్వనాధస్వామికి రుద్రాభిషేకం చేశారు. అర్చకులు గంధళ్ళ శ్రీనివాసులు రుద్రాభిషేకం చేయించారు. ఎన్నికలకు ముందు చంద్రమోహన్‌రెడ్డి గెలవాలని రుద్రాభిషేకం మొక్కుబడిని సోమవారం తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గాలి రామకృష్ణారెడ్డి, నెల్లూరు మాజీ మేయర్ ఎన్.భానుశ్రీ, జనసేన నాయకురాలు విజయలక్ష్మీ, టీడీపీ నాయకులు శ్రీలత, మల్లిత, విష్ణుప్రియ, పచ్చిపాల రామిరెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభి రామిరెడ్డి, కలికి వేణురెడ్డి, ముంగర విజయభాస్కర్‌రెడ్డి, వెడిచర్ల వెంకటరమణారెడ్డి, కరియావుల మధునాయుడు, తిక్కవరపు వెంకటేశ్వరరెడ్డి, మానుగుంట సుధాకర్‌రెడ్డి, రావుల అంకయ్య, రాయపాటి కిరణ్‌కుమార్, విద్యాకమిటీ చైర్మన్‌లు బండికట్టు రవి, పుట్టా మస్తాన్, శివుడు రాజాగౌడ్, వెందోటి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి తహసిల్దారుకు అబినందనలు



**బుచ్చి ఆగష్టు 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అబంటి వెంకటేశ్వర్లను ఖజనా శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఖజానా శాఖ పూర్వ ఉద్యోగి అయిన వెంకటేశ్వర్లు అంచెలంచెలుగా ఎదిగి నేడు తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం ప్రజలకు అత్యుత్తమ సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్ధానాలకు చేరుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఖజానా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రమణారెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షులు పి కిరణ్‌కుమార్, నెల్లూరు జిల్లా సెక్రటరీ ఎస్‌డి .రెహమాన్, ట్రెజరర్ ఎస్‌కె. జిలానీబాషా, వింజమూరు ఎస్‌టిఓ యడవల్లి దయాకర్, జాయింట్ సెక్రటరీ బూడిద శ్రీనివాసులు, కాకి నరేంద్రబాబు, సాదు చంద్రశేఖర్, సూక్ష్మ కళాకారుడు కె.వి శేషగిరిరావు, తదితరులు పాల్గోన్నారు.